నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023 | NALGONDA | పేజీలు PAGES : 12

# జయహో.. కేసీఆర్



## జన జాతరను తలపించిన సీఎం కేసీఆర్ సభలు



తొలి దఫాలో ఎనిమిది నియోజకవర్గాల్లో పూర్తి

అన్నిచోట్లా గులాబీ దళపతి ప్రసంగానికి అనూహ్య స్పందన

నల్లగొండ ప్రతినిధి, నవంబర్1(నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోరుతూ కేసీఆర్ పాల్గొన్న అన్ని ప్రజా ఆశీర్వాద సభలు సూపర్ సక్సెస్ అయ్యాయి. పక్షం రోజుల్లో మొత్తం ఎనిమిది నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల పక్షాన కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అన్నిచోట్లా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి కేసీఆర్, బీఆర్ఎస్‌పై తమ అభిమానాన్ని చాటారు. గత నెల 16వ తేదీన భువనగిరి నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ప్రచారం మొదలైంది. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తొలి ప్రచార సభ విజయవంతమైంది. భువనగిరిలో ప్రశాంతమైన వాతావరణం బీఆర్ఎస్‌తోనే సాధ్యమైందని, మరోసారి శేఖర్‌రెడ్డిని గెలిపిస్తే

మిగతా III లో...



# ప్రతిభకు పెద్దపీట



పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

నిరుపేదల తలుపుతట్టిన ప్రభుత్వ ఉద్యోగాలు

సాధారణ కుటుంబాల నుంచి పెద్ద సంఖ్యలో ఎంపిక

పైరవీలు, డబ్బులకు గతంలో కొలువుల మేళాలు

హర్షం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు

4లో..

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో కులం, మతం, డబ్బు, దస్కం, పైరవీలు, అక్రమాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రతిభకే పెద్దపీట లభిస్తున్నది. అందుకు స్వరాష్ట్రంలో జరిగిన పలు ఉద్యోగాల నియామకాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతిభ కనబర్చిన ఎంతో మందికి తుది ఫలితాల్లో సర్కార్ కొలువు తలుపుతట్టింది. సమైక్య పాలనలో పైరవీకారులు, డబ్బున్నోళ్లకే ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగాలు దక్కేవని నానుడి ఉండే. బీఆర్ఎస్ పాలనలో అలాంటి వాటికి తావు లేకపోవడంతో వివిధ విభాగాల్లో ఎంపికైన ఉద్యోగుల్లో అత్యధికులు సాధారణ కుటుంబాలకు చెందిన యువకులే ఉంటుండం విశేషం. దాంతో ఎవరి జోక్యం లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది.

– నల్లగొండ ప్రతినిధి, నవంబర్1(నమస్తే తెలంగాణ)

# రేపటి నుంచి నామినేషన్లు

## నియోజకవర్గాల వారీగా ఆర్‌ఓ కార్యాలయాల ఏర్పాటు

ఎక్కడికక్కడే నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు

10వ తేదీ వరకు కొనసాగనున్న ప్రక్రియ

ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు. బీ-ఫామ్ అందజేత

తర్జన భర్జనల్లో కాంగ్రెస్, బీజేపీ, ఇతర విపక్షాలు

అసెంబ్లీ ఎన్నికల్లో కీలక ఘట్టానికి తెరలేవబోతున్నది. రేపటి నుంచి నామినేషన్ల దాఖలు కానున్నాయి. నియోజకవర్గాల వారీగా ఇప్పటికే ఆర్‌ఓ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. వాటిలోనే పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు అన్ని చోట్లా ముందు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఆ వెంటనే నామినేషన్ల స్వీకరణ మొదలు కానున్నది. ప్రభుత్వ పనిదినాల్లో ప్రతి రోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగనున్నది.





ఈ నెల 10వ తేదీ నామినేషన్ల దాఖలుకు ఆఖరు తేదీ. ఈ ఎన్నికల్లో ఆది నుంచి దూకుడు మీద ఉన్న బీఆర్ఎస్ నెల రోజుల కిందటే అభ్యర్థులను ప్రకటించి, బీ-ఫామ్ సైతం అందజేసింది. కానీ నేటికీ ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీ ఉమ్మడి జిల్లాలోని అన్ని అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయడంలోనే తర్జనభర్జన పడుతున్నాయి. అగ్రనేతల మధ్య ఆధిపత్య పోరు, తమ అనుచరులకు టికెట్ ఇప్పించుకునే క్రమంలో ఆయా పార్టీల్లో తీవ్ర గందరగోళం కనిపిస్తున్నది.

– నల్లగొండ ప్రతినిధి, నవంబర్1 (నమస్తే తెలంగాణ)

# 20 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడేం చేస్తావ్

నల్లగొండను సర్వనాశనం చేసింది నువ్వు కాదా?



నల్లగొండ : ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, నాయకులు చెరుకు సుధాకర్, చాడ కిషన్ రెడ్డి, పూల రవీందర్

నలుగురు కాంట్రాక్టర్లకు డబ్బులిచ్చి కొంటే గెలుస్తావా?

ఎస్సీ, బీసీలను బానిసల్లా చూసే నీకు ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

కోమటిరెడ్డిపై మండిపడ్డ నాయకులు బండ, తక్కెళ్లపల్లి, కంచర్ల, చెరుకు, పూల, చాడ

రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ సర్కారే వస్తుందని వెల్లడి

3లో..

# బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి



చిట్యాల : గుండ్రాంపల్లిలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమే..

గెలువక ముందే ఇలా ఉంటే గెలిస్తే ఇంక ఎన్ని అరాచకాలు ఉంటాయో..?

గుండ్రాపల్లి ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి చిరుమర్తి

IVలో..

## మూడో కాన్వకేషన్‌కు ఎంజీయూ సిద్ధం

ఈ నెల 8న నిర్వహించేందుకు నిర్ణయం

ఎంజీయూ వెబ్‌సైట్‌లో టాపర్స్ లిస్ట్

ఉమ్మడి జిల్లాలోని 40 మందికి బంగారు పతకాలు, 17 మందికి పీహెచ్‌డీలు

IIIలో..